
# సింగిల్ పేజీ కథలు

''అబ్బాయి బాంబేలో ఒక పె కంపెనీలో సిఏగా చేస్తూ నెలకు పద్దెనిమిది వే సంపాదించుకుంటున్నాడు. ఎర్రగా బుర్రగా ఉ వాడు కాబట్టి మీ అమ్మాయికి సరిజోడీ. అ కి మీ అమ్మాయి ఫొటో చూపించి వివరాలు ప్పాను. అమ్మాయి బాగా నచ్చింది. మీరెళ్లి వాళ్ల మాట కదిలించి వస్తే మిగతా కథ నేను న పుతాను!'' భరోసాగా అన్నాడు పెళ్లి పేరయ్య రామచంద్రయ్య.

అతను చెప్పిన వివరాలు తనకు బా నచ్చినట్టు తలూపాడు శివరాం. 'ఏమం వ్?' అన్నట్టు భార్య జానకి వైపు చూశాడు. మీకు నచ్చితే నాకు నచ్చినట్టే' అన్నట్టు తలూపిం మె.



''సరే! రేపు నువ్వొచ్చి నన్ను తీసుకుని ళ్లిం టికి వెళ్లు'' అని చెప్పాడు శివరాం పెళ్లి పేరయ్యతో.

''శుభం'' అంటూ లేచాడు రామచం య్య సంతోషంగా. అతని ఆనందమంతా రా యే కమీషన్ మీదే. బాగా డబ్బున్న వాళ్ల పెళ్లి. ంత లేదన్నా ఏడెనిమిది లక్షల కట్నం. ఆడపెళ్ల వాళ్ల తరఫునుండి టూ పర్సెంట్, మగపెళ్లి వాళ్ల రఫు నుండి త్రీ పర్సెంట్ కమీషన్ అతన్ని ఉ స్తు న్నాయి. పెళ్లికొడుకు ఫొటో, బయోడేట వివ రాలు శివరాంకిచ్చి వెళ్లిపోయాడు.

''అబ్బాయి బాగున్నాడు, మంచి ఉద గం, కాలేజీనుండి సుమ రాగానే దాని ఉ ్యం కనుక్కో'' చెప్పాడు శివరాం భార్యతో.

''అలాగే!'' నంటూ తలూపిందామె.

ఫొటో చూసి నవ్వుకుంటూ వివరాలలోకి వెళ్లిన సుమ మొహంలో రంగులు మారడం చూసి ''ఏం జరిగిందే?'' అనడిగింది జానకి కూతుర్ని.

''అబ్బాయి పేరు చూశావా 'రామలింగం' అట మమ్మీ'' అని అంది సుమ దిగులుగా.

## పేరులో ఏముంది!

''అవునే, నీకు చెప్పడం మరచిపోయాను. అది వాళ్ల తాతగారి పేరట. ఆయన మీద గౌరవంతో ఆ అబ్బాయికి ఆ పేరు పెట్టారు''

''ఆ పేరు నాకు నచ్చలేదు మమ్మీ!''

''పేరు బాగోలేదని మంచి సంబంధం వదులుకుందామా చెప్పు'' అనునయంగా అంది జానకి.

మొహం అదోలా పెట్టింది సుమ.

''బాంబేకెళ్లిపోతావ్. నీ లైఫ్ నీ ఇష్టం వచ్చినట్టు తీర్చిదిద్దుకోవచ్చు. అడ్డుచెప్పడానికి అత్తామామ మీ దగ్గరుండరు''

మౌనంగా వింది సుమ. అయిష్టంగానే అతన్ని చేసుకోడానికి ఒప్పుకుంది.

''ఏమే, దీనికి పెళ్లి కుదిరిందట. మంచి సంబంధం, అబ్బాయి బాంబేలో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడట!'' ఈర్ష్యతో కూడిన కంఠం.

''నిజమేననుకో. అబ్బాయి పేరేంటో తెలుసా? రామలింగం! దీన్ని పెళ్లయిన తరువాత మనం 'మిసెస్ లింగం' అని పిలవొచ్చు. పేరు తమాషాగా వుంది కదూ!'' ఇంకో ఎగతాళి కంఠం.

తుళ్లిపడింది సుమ. ఫ్రెండ్స్ తనని బాగా ఎగతాళి చేస్తారు కాబోలనుకుంటూ నీరసంగా నిట్టూర్చింది.

ఆ రోజు సుమకు పెళ్లిచూపులు. ఆత్రుతగా చూస్తోంది సుమ 'రామలింగం' రాకకోసం. అనుకున్నట్టుగానే అనుకున్న టైంకే వచ్చేసారు పెళ్లివారు. కిటికీలో నుండి తొంగిచూసింది పెళ్లికొడుకు వైపు. ఎర్రగా, బుర్రగా అందంగా, దర్జాగా ఉన్నాడు రామలింగం. 'ప్చ్... పేరే. ఏ సుమనో, అజయ్' అయివుంటే ఎంత బాగుండేదనుకుంది.

ఫార్మాలిటీస్ అన్ని పూర్తయ్యాయి. అబ్బాయి అమ్మాయికి, అమ్మాయి అబ్బాయికి నచ్చితే ఇక నిశ్చితార్థమే అనుకున్నారు.

రామలింగంతో పర్సనల్‌గా మాట్లాడాలని తల్లితో చెప్పింది సుమ.

''అమ్మో మీ నాన్నేమంటాడో'' అందామె భయంగా. ఇంతలో పెళ్లికొడుకే పెళ్లికూతురితో మాట్లాడాలన్నది కబురొచ్చింది. కాగల కార్యం గంధర్వులే తీర్చారన్నట్టు తేలిగ్గా నిట్టూర్చారు తల్లీ కూతుళ్లు.

రెండుక్షణాల నిశ్శబ్దం తరువాత రామలింగం ''నన్ను పెళ్లి చేసుకోవడం మీకిష్టమేనా?'' అనడిగాడు.

''అదా... అదీ!'' నసిగింది సుమ.

''ఏమైనా అభ్యంతరాలుంటే ఇప్పుడే చెప్పండి. ఇదివరకు ఒకమ్మాయి కేవలం నాపేరు బాగోలేదని రిజెక్ట్ చేసింది''

గొంతులో వెలక్కాయ పడ్డట్టైంది సుమకు ఆ మాటలు వినగానే.

''పోనీ, ఆపేరును మార్చుకుని వుండివుండే బాగుండేదేమో కదా!'' చిన్నగా అడిగింది సుమ.

''సుందర్ అని పేరు పెట్టుకుని వుండి చండాలంగా వున్న అబ్బాయిని మీరు ప్రేమిస్తారా?''

ఏం చెప్పాలో తోచలేదు సుమకు.

''అఫ్‌కోర్స్. ఎంత వరస్ట్‌గా ఉన్న వ్యక్తయినా ఎప్పుడో ఒకప్పుడు ఎవరికో ఒకరికి నచ్చి తీరుతాడు. అంటే ఏంటి, మనిషి పేరు కాదు మనసే ప్రధానం అనేగా!''

లాజిక్ బాగానే యూజ్ చేశాడు అనుకుంది.

మళ్లీ అతనే ''నాకీ పేరంటే గౌరవం. మా తాతయ్య బజారులో బాల్‌కోసం పరిగెత్తిన నా మీదకు లారీ బ్రేక్స్ ఫెయిలై వస్తుంటే, నన్ను తోసి తను బలైపోయాడు. నా మీద ప్రేమతో ఆయన తన జీవితాన్ని వదులుకున్నాడు. నేనేమో ఆయన మీద ప్రేమతో ఆ పేరు పెట్టుకున్నాను. నాకోసం తన లైఫ్‌ని త్యాగం చేసిన తాతయ్య కోసం నా

పేరును మాత్రం వదులుకోను!''

మౌనంగా వింది సుమ.

''మీరేమైనా నాతో మాట్లాడద మకు న్నారా?'' అడిగాడతను సుమ దగ్గరగా వ

మళ్లీ తనే ''కేవలం పేరు కోసం మని వదు లుకునేంత కుసంస్కారి కాదు ఈ సుమ, ా!'' అన్నాడు.

తనలా పొగుడుతూంటే మనసంత ుచిం చుకుని పోయినట్లనిపించింది ుకు. 'అవునూ... కాదూ!' అన్నట్టు తలాడిం ది.

''థాంక్స్. అయితే నేను నీకు నచ్చినట్టే!''

సిగ్గుతో తలాడించింది సుమ.

నవ్వుతూ బైటికొచ్చిన సుమని ఆ ్యంగా చూసింది జానకి. రహస్యంగా ఆమె రకెళ్లి చిన్నగా అడిగింది జానకి కూతుర్ని ''అ ం తన పేరు మార్చుకోవడానికి ఒప్పుకున్నాడా ఏం?'' అనడిగింది.

''లేదమ్మా... నేనే నా మనసు మార్చుకు న్నాను. అతనిలోని సెంటిమెంట్స్ నాకు నచ్చాయి. అతని ఫీలింగ్స్ నాకు నచ్చాయి. ఇక అతని పేరుతో నాకు పనేముంది?''

ఒక్క పదినిముషాల్లోనే సుమ మనసుని మార్చే సిన రామలింగం వైపు ఆశ్చర్యంగా చూసింది జానకి.

''మీ పేరు విషయంలోనే కాస్తంత అసంతృప్తిగా ఉంది బాబు మా అమ్మాయికి!''

''డోంట్ వర్రీ ఆంటీ. ఐ కెన్ మేనేజ్ హెర్!''

''చాలా కష్టం బాబు''

''కష్టాన్ని ఇష్టంగా మార్చుకోవడం లోనే వుంది మన గొప్పతనమంతా''

పెళ్ళిచూపులకు ముందు ఒకరోజు సరదాగా తమింటికొచ్చి తనతో రామలింగం సంభాషించిన విషయం సుమకు చెప్పకపోవడం మంచిదైంది అనుకుంది జానకి.

వేరే అమ్మాయికి కేవలం తన పేరు నచ్చలేదన్న విషయం అబద్ధం చెప్పి సుమ మనసుని తనకను కూలంగా తిప్పుకున్న 'రామలింగం'కు తన తాతయ్య అప్పుడప్పుడనే మాటలు గుర్తుకొచ్చాయి. 'అవసరానికి అబద్ధాలాడితే తప్పు లేదు- నిజం చెప్పడం కన్నా అబద్ధం చెప్పడమే మేల నుకుంటే ఆ పని చెయ్యడం తప్పుకాదు' అని తమాషాగా అనే తాతయ్యని గుర్తుకి తెచ్చుకున్నాడు రామలింగం.

**-కె. లలితారాజ్**
**(ఒంగోలు)**

# తికరసం

'తికరసం' అనే టైటిల్ చూసి 'తిక్కర ' అని చదువుకున్నారా! అచ్చు తప్పు పడిందని అను న్నారా! కాదు, కానేకాదు. కచ్చితంగా 'తికరసమే'! అదే నవర సాల్లో 'తికరసం' లేదే అని ఆశ్చర్యపోతున్నారా వును మరి, నేనూ కొత్తలో అలానే అనుకున్నాను, ఫ్రెండ్ రామారావు చెప్పేవరకూ.


రామారావు 'తికరసం'లో క్రియాశీలక ్యుడు. 'తికరసం' అనగా 'తిరిగొచ్చిన కథా రచయితల ంఘం' అని అతనే నాకు చెప్పాడు. అది విని మొదట్లో ం ఆశ్చ ర్యపోయాను, ఇలాంటి సంఘం కూడా వుంద అని. అన్నిటికీ యూనియన్లు ఉన్నట్లే తిరిగొచ్చిన రచయితలు అందరూ కలిసి పెట్టుకున్న సం అని, దానికి అధ్యక్షుడు అయిన కథ్రలావుని పరిచయం చేశాడు రామారావు. కథ్రలావు అ పేరు సుందర్రావుగానీ, కథా రచయితగా తెచ్చుకోవాలని కథ్రలావు అని కలంపేరు పెట్టు కథలు రాయడం మొదలుపెట్టాడుట. అం అతనంటే గిట్టని వాళ్లు మాత్రం అతనికి క రాయడం ఎలానూ రావు కాబట్టి (కథ్రలావు పేరు సరిగ్గా సరిపోయిందంటారు.

ఇంతకీ అసలు విశేషమేమిటంటే, వచ్చే వారం 'తికరసం' వార్షిక సమావేశం. నా స్నేహిత రామారావు ప్రోద్బలం వల్ల నేనుకూడా సంఘంలో మెంబర్నయ్యాను. ఎందుకంటే కూడా అలాంటి రచయితనే మరి!

ఆ రోజు సమావేశం సరిగ్గా ఐదు గంటలకి రంభ మైంది. రామారావు హడావిడికి అంతేలేదు. ్రలావు సంగతి సరేసరి! నాకు చాలా కుతూహలంగ ఉంది. ఇలాంటి సమావేశం నాకూ కొత్తేమ్మరి! అక్కడ నా చాలా మంది పరిచయమయ్యారు. అంతమంది రచ ంతలు ఈ పట్టణంలో ఉన్నారని నాకు అప్పుడే తెలిసిం

ముఖ్య అతిథిగా ఓ చిన్నసైజు రచయి ాంబా బుని పిలిచారు. అతనివి ఓ కథా, అరా ఏదో పత్రికలో అచ్చయ్యిందట. అతను తన ప్రసంగంలో తనకి తెలి యని... సారీ, తెలిసిన కథా పరిజ్ఞానం వివరించాడు. కొన్ని మెలకువలు తెలిపాడు. మాలాంటి వాళ్లకి సలహాలిస్తూ తనో పెద్ద హీరోలా ఫీలయ్యాడు!

అనంతరం అధ్యక్షుడు కథ్రలావు ప్రసంగం ఆవే శంగా, ఉత్తేజంగా కొనసాగింది. సంఘం సభ్యుల




డిమాండ్లు వెల్లడించాడు. అందులో కొన్ని ఏమనగా పత్రి కలు 'తిరిగొచ్చిన కథల పోటీ' ప్రవేశపెట్టాలనీ, అందులో బాగున్నవాటికి బహుమతులు ఇవ్వాలని. 'తిరిగొచ్చిన కథల సంపుటి' ప్రచురణకు ప్రభుత్వం సహాయపడా లనీ, సంఘం సభ్యులకు పత్రికల తరపున శిక్షణ ఇప్పిం చాలనీ... ఇలా సాగింది అతని ప్రసంగం. పోస్ట్‌మాన్‌లు, చిత్తుకాగితాల వ్యాపారులు తమను చులకనగా చూడరా దని, అలా ప్రభుత్వం చట్టం తేవాలని, గేలిచేసే పోస్ట్‌మా న్‌లకి దసరా మామూళ్లు కట్ చేయాలని, పత్రికా ఆఫీ సుల ముందు ధర్నా చేయాలనీ కూడా అన్నాడు. తమ ప్రయత్నాలేవీ ఫలించకపోతే, తనే సంఘం తరపున ఓ పత్రిక నెలకొల్పి తిరిగొచ్చిన కథలు ప్రచురిస్తానని సభికు లకి హామీ ఇచ్చేసరికి, సభికుల చప్పట్లతో హాలు మారు మ్రోగిపోయింది.

ఇదంతా జరిగి అప్పుడే ఓ ఏడాదయింది. ఈ సంవ త్సరం ఫంక్షన్ కోసం ఏర్పాట్లు చురుకుగా సాగుతు న్నాయి. సమావేశం ఇంకో నాలుగు రోజులుందనగా, ఓ రోజు రామారావు మా ఇంటికొచ్చాడు.

"గురువుగారూ! ఈ మధ్యనేమయినా కథ్రలా వుగానీ మీఇంటికి వచ్చాడా?" అని అడిగాడు.

"లేదు. ఈ మధ్యన నేను అసలు కలవలేద తన్ని" అన్నాను.

సంగతేమిటని అడిగాను నేను కొద్దిసేపటి తర్వాత. కొద్దిసేపు తటపటాయించి అన్నాడు-

"ఏం లేదు గురువుగారూ! ఈ ఏడాది ఫంక్షన్ దగ్గరకొచ్చేసింది కదా. ఆహ్వాన పత్రికలు ప్రింట య్యాయి కూడా. ఏర్పాట్లన్నీ చురుగ్గా సాగుతు న్నాయి. అయితే ఓ వారం నుంచి కథ్రలావుగారు కనబడటం లేదు. ఇంట్లో గానీ, ఆఫీసులో గానీ దొర కలేదు. అతన్ని గురించి వెతకని జాగా లేదు. మీకే మైనా అతని గురించి తెలుసేమోనని అడిగాను"

వార్షికోత్సవం ఇంకో రెండ్రోజులుందనగా కథ్రలావు గురించి ఓ ముఖ్యమైన వార్త తెలిసింది. అదే మనగా...

'తిరిగిరాని కథ!' అనే అతని కథొకటి పత్రికలో ప్రచు రితం అయిందట. దాంతో అతను 'తికరసం' వదిలేసి వేరే సంఘంలో చేరిపోయి అధ్యక్షుడి పదవికై ట్రై చేస్తు న్నాడట! ఈ వార్త విని 'ఔరా!' అనుకున్నాను నేను.

**-డి.వి.డి. ప్రసాద్ (బలంగీర్-ఒరిస్సా)**